విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 15, ఏప్రిల్ 2023

వైసీపీ నేతలు సిండికేట్‌గా రైతులను దగా చేస్తున్నారు

విశాలాంధ్ర - ప్యాపిలి : నారా లోకేష్ యువగళం పాదయాత్ర నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున, టిడిపి నేతలు,యువకులు, కార్యకర్తల నడుమ ఉత్సాహ భరితంగా జరిగింది. శుక్రవారం ప్యాపిలి మండలంలో గుడిపాడు గ్రామంలో ఉదయం 8 గంటలకు నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభమైంది. మొదట మొదట అంబేద్కర్ జయంతి సందర్భంగా నారా లోకేష్, డోన్ నియోజకవర్గం ఇన్చార్జి ధర్మావరం సుబ్బారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుడిపాడు గ్రామ శివారులో గొర్రెల మేకల అభివృద్ధి సహకార సమైక్య నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 1.76 కోట్ల లక్షల మేకలు ఉన్నాయని, గొర్రెల మేకల పెంపకానికి పచ్చిగా బయలు భూములు తగ్గిపోయాయన్నారు. ఎన్సీబీసీ పథకంలో సబ్సిడీ 20శాతం ఉందని దీనిని 70శాతంకు పెంచాలని, గొర్రెల పెంపకం దారులకు 50సంవత్సరాలుగా పింఛన్ సౌకర్యం కల్పించాలని, జీవాలకు షెడ్ వేసి విపత్తుల నుంచి కాపాడలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్సిడీ పెంచుతామని, జీవాలకు షెడ్లు నిర్మిస్తామని, 50సంవత్సరాలకు పింఛన్ పై మేనిఫెస్టోలో స్పష్టత ఇస్తామన్నారు. మార్గ మధ్యంలో పోతుదొడ్డి, మాం దొడ్డి, మామిడి రైతులు మామిడి పంట ఇతర రాష్ట్రాల ఎగుమతి చేస్తున్నామని గిట్టుబాటు ధర లేని సమయంలో ఇబ్బందులు పడుతున్నామని కావున స్టోరేజ్ గొడాములను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఇందుకు లోకేష్ స్పందిస్తూ వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మామిడి రైతుల పరిస్థితి అగమ్య గోచారంగా మారిందని ఆయన అన్నారు. వైసీపీ నేతలు సిండికేట్‌గా మామిడి రైతులను దగా చేస్తున్నారని, తాము అధికారంలోకి వస్తే మామిడి బోర్డ్ స్టోరేజ్ గోడౌన్లను ఏర్పాటుపై ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. హనుమంతరాయని పల్లె గ్రామ ప్రజలు వర్షభావ పరిస్థితుల వలన వ్యవసాయంలో తీవ్రంగా నష్టపోతున్నామని, మంచినీటి సౌకర్య కోసం చెరువును ఏర్పాటు చేయాలనీ వారు కోరారు. లోకేష్ మాట్లాడుతూ పథకం ద్వారా ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామన్నారు. పోదొడ్డి, మాం దొడ్డి, గ్రామ మహిళలు 70వ పాదయాత్ర సంధ్బంగా మహిళలు 70 గుమ్మకాయలతో దిష్టి తీసి పాదయాత్ర విజయవతం కావాలని మహిళలు ఆశీర్వదించారు. టీడీపీ నేతలు భూమా అఖిలప్రియ, కోట్ల సుజాతమ్మ, బీసీ జనార్ధన్ రెడ్డి, గౌరు.వెంకటరెడ్డి, నాగేశ్వరరావు యాదవ్, గౌతమ్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దాం

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా అవుకు మెట్ట వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ అణగారిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత అంబేద్కర్ కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏ సుబ్బారెడ్డి , ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి డి. శివ బాలకృష్ణ, నంద్యాల జిల్లా ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శివయ్య, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆవుల సుదర్శన్ యాదవ్, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు కే కాలింగి రాముడు సిపిఐ నాయకులు శివ నాగయ్య,ఖాదర్, ఇమామ్, కార్యకర్తలు ఊసేని, సుబ్ర హ్మణ్యం, నారాయణ, మద్దిలేటి మహిళా సమైక్య నాయకులు వెంకటలక్ష్మమ్మ, మద్దమ్మ,రామ లచ్చమ్మ, పద్మావతి ,రాజమ్మ , ఏఐటియుసి అధ్యక్షులు కుల్లాయిస్వామి, సుబ్బయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు

విశాలాంధ్ర - చాగలమర్రి : సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ తులసమ్మ తెలిపారు. చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతి కార్యాలయ ఆవరణంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గ్రామసభలు ఎంతో దోహదపడుతాయన్నారు. అభివృద్ధి పనులపై గ్రామస్తులతో సర్పంచ్ చర్చించారు. అలాగే ఈ గ్రామసభలో కార్య నిర్వహణాధికారి సుదర్శనరావు ప్రగతి నివేదికను, అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలను చదివి వినిపించారు. వార్డు సభ్యులు,పంచాయితీ కార్యాలయ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికులకు యూనిఫామ్ పంపిణీ

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె పట్టణం లోని పొదుపు భవనంలో బనగానపల్లె గ్రామపంచాయతీ కి చెందిన 90 మంది పారిశుద్ధ కార్మికులకు 2 లక్షల37 వేల,029 రూపాయల విలువచేసే రెండు జతల యూనిఫాంలు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, గ్రామ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు చేసే వారి విధులు ఎవరు చేయలేని సాహసోపేతమనిపారిశుధ్య కార్మికులకు ఏమి ఇచ్చిన కూడా వారి రుణం తీర్చుకోలేమని పేర్కొన్నారు. బనగానపల్లె మండలం ఎంపీడీవో శివ రామయ్య, బనగానపల్లె మండల జడ్పిటిసి సభ్యురాలు లక్ష్మీ సుబ్బమ్మ , గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ అధికారి ఖలీల్ భాషా, వార్డు మెంబర్లు కుమ్మరి సురేష్, డాక్టర్ మహ్మద్ హుస్సేన్ ఈసారి ఎల్లయ్య,గౌండ కంబగిరి, గ్రామపంచాయతీ సిబ్బంది వైయస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయండి

విశాలాంధ్ర -పగిద్యాల : కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు అధికారంలో ఉండి దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్త వుతున్న ఇంతవరకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయలేదని స్థానిక తహసి ల్దార్ భారతికి శుక్రవారం సిపిఐ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ వినతి పత్రం సమర్పించారు. వెంటనే ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు లేక, కట్టించుకునే స్తోమత లేక పేద ప్రజలు పలు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రతి మరుగుదొడ్డికి 50 వేల రూపాయల వరకు మంజూరు చేయాలని ఆయన కోరారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పారిశుధ్య మెరుగుకు చర్యలు

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాలలో పారిశుధ్యము మెరుగుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఈఓపిఆర్‌డి నాగేంద్రయ్య తెలిపారు. మండలంలోని మల్లెవేముల సచివాలయ పరధిలోని మల్లెవేముల,కలుగోట్లపల్లె,గొట్లూరు, రాజోలి గ్రామాలలో శుక్రవారం డ్రై డే సందర్బంగా పంచాయితీ కార్యదర్శి ఆది నారాయణ ఆధ్వర్యంలో ఓవర్ హెడ్ ట్యాంకులు,మినీ ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ చల్లారు.అలాగే మురికి కాలువలను శుభ్రపరచి,నీరు నిల్వ ఉన్న చోట వేస్ట్ఆయిల్,బ్లీచింగ్ పౌడర్ చల్లారు.ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామాలలో వృధా నీటిని రోడ్లపై వేయరాదని ప్రజలను కోరారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని 80 బన్నూరు గ్రామంలో మిక్కాయిలు 30 సంవత్సరాలు అనే యువకుడు బుధవారం ద్విచక్ర వాహనం పై వెళుతూ ప్రమాదవశాత్తు మరణించాడు. విషయం తెలుసుకున్న నందికొట్కూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి ,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు నూనెపల్లె ఎల్లారెడ్డి 5000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వైయస్ఆర్సిపి నాయకులు ఎల్లారెడ్డి మాట్లాడుతూ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి యువసేన ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. మృతుని కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి రమణారెడ్డి తెలుగు సాంబ, అంజి, రాజేష్, బాలు, శ్రీను పాల్గొన్నారు.

సర్పంచును సన్మానించిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పార్లమంచాల గ్రామంలో గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మన్న మరియు పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గాదె రోషన్న ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సర్పంచును ఘనంగా సన్మానించారు. డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గాదె రోషన్న మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలోని రిజర్వేషన్లు రాసిన ఫలితంగానే నేడు దళితులు అందరూ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ,ఎమ్మెల్యేలు, ఎంపీలు ,అవుతున్నారని వారన్నారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యువకుడికి గాయాలు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలోని ఇంజేడు గ్రామ సమీపంలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న యువకుడు శుక్రవారం ప్రమాదవశాత్తు కిందపడి గాయాలయ్యాయి. ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన మహమ్మద్ షాకీర్ అనే యువకుడు మండలంలోని మాయలూరు గ్రామానికి పనుల నిమిత్తం వెళ్లి పనులు ముగించుకొని తిరిగి ఆళ్లగడ్డకు వెళ్తుండగా పై సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు 108కు సమాచారం అందజేయగా సిబ్బంది వెంటనే అక్కడికి వెళ్లి చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కోసం పైలెట్లు రఫీ షబ్బీర్లు అళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

డాక్యుమెంట్ పోయినది

డోన్ పట్టణంలోని కొండపేటకు చెందిన బి.లీలావతి భర్త బి.కవేటప్ప ఇంటికి సంబంధించిన డాక్యుమెంట్ నెంబరు 351/2004/1585/2002,2144/2021పోయినది.ఎవరికైనా దొరికితే తిరిగి ఇవ్వగలరని మనవి.

బి. లీలావతి
సెల్ నెంబర్ 6301368108

మతోన్మాద బీజేపీని సాగనంపుదాం - దేశాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-డోన్ : మతోన్మాద బిజెపిని సాగనంపి, దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు అన్నారు. శుక్రవారం డోన్ పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి ఎస్. పులి శేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య లు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి వ్యక్తి గొంతు ఎత్తి కేంద్ర ప్రభుత్వం దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. లేకుంటే అందరి భవిష్యత్తు చీకటి మయం అయిపోతుందని మోడీ అమిత్ షా ల నాయకత్వంలో బిజెపి ఆర్ఎస్ఎస్ కూటమి అన్నదమ్ముల కలిసిమెలిసి ఉండవలసిన ప్రజల మధ్య మత చిచ్చు రాజేస్తుందన్నారు. మరోవైపు ఆదాని, అంబానీ లాంటి ప్రతి సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతున్నది ప్రశ్నించే ప్రతి ఒక్కరిని నిరంకుశంగా అణిచివేస్తున్నారని మండిపడ్డారు. మన రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం అంతా ఇంతా కాదని, ప్రత్యేక హెూదా, పోలవరం నిధులు రాజధాని నిర్మాణం రైల్వే జోన్, రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవన్నీ పార్లమెంట్ సాక్షిగా విభజన చట్టంలో ఇచ్చిన హామీలు వీటిలో ఏ ఒక్కటి దాన్నేనా అమలు చేయలేదన్నారు. పైగా రాష్ట్రానికి ఆయు పట్టు లాంటి విశాఖ ఉక్కుని ఆదానికో, జిందాల్కో మరో కార్పొరేటు రాబందులకు కట్టబెట్టడానికి కేంద్రం కుట్ర చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దాసోహం అంటున్నదని, ఇంత ద్రోహం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నాడన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు అందరం కలిసి ముందడుగు వేద్దాం మన ఐక్యతను పరిరక్షించుకుందామన్నారు. రాష్ట్ర హక్కులను సాధిద్దాం ప్రజలందరకు దుర్భరంగా మారిన కేంద్ర మతోన్మాదం మోడీ ప్రభుత్వాన్ని సాగనంపదం ప్రజల పాలిట పిడకల్లాగా మారిన కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలను ఓడిద్దామని పేర్కొన్నారు.దేశ స్వతంత్రాన్ని రాజ్యాంగ విలువలను కాపాడుకుందామన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి బి నారాయణ, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి సుగుణమ్మ,లక్ష్మీదేవి, దేవిమని, హసీనా, మారుతి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ప్రభాకర్, అబ్బాస్, విజయ్, రామ్మోహన్, జి రామకృష్ణ, రంగస్వామి,దివాకర్, సుధాకర్, మాధవయ్య, మనోహర్, బాల మద్దయ్య,కే చంద్రశేఖర్,ఎర్రిస్వామి, సుధాకర్,మధు, కేసన్న పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నంద్యాల : ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద నరేంద్ర మోడీని ఓడించండని సిపిఐ, సిపిఎం నేతలు ప్రచార ఆందోళన ప్రారంభ సభలో పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం వచ్చిందని, దీనిపై ప్రజలను చైతన్యం చేయడం కోసం ఏప్రిల్ 14 నుండి 30 వరకు ప్రచార ఆందోళన చేపడుతామని ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓడించండని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం రమేష్ కుమార్ లు ప్రజలకు పిలుపునిచ్చారు.నంద్యాల పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని సిపిఐ, సిపిఎం నాయకత్వంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం జరిగిన సభలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి పి నరసింహ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సభలో ఎన్ రంగనాయుడు, రమేష్ కుమార్ లు మాట్లాడుతూ అన్నం పెట్టే వ్యవసాయాన్ని కూడా కార్పొరేట్లకు దారాదత్తం చేస్తున్నారని, అడవులు, భూములను విద్యుత్ ప్రాజెక్టులను గనులను తమ మిత్రుడు ఆదానికి అప్పజెప్పడం నీచమైన చర్య అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు, గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేని విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తుందన్నారు. దేశ సమైక్యత సమగ్రత రాజ్యాంగ విలువల పరిరక్షణ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విభజన హామీల అమలు విశాఖ ఉక్కు పరిరక్షణ సామాన్య ప్రజల పరిరక్షణ ప్రధాన కర్తవ్యం కోసం పాదయాత్రల ద్వారా ప్రజలను చైతన్యం కలిగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు, సిఐటియు నాయకులు వెంకట లింగం ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి విష్ణు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సురేష్, ఎర్రిస్వామి, యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆత్మకూరు టౌన్ : సిపిఐ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి దానికి నాయకత్వం వస్తున్నటువంటి నరేంద్ర మోడీని గద్దె దించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 30వ తేదీ వరకు ప్రచార ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి కె.శ్రీనివాసులు అన్నారు.పాములపాడు మండల కార్యదర్శి ప్రసాద్ హమాలి యూనియన్ నాయకులు భీమ లింగం నాగ శేషులు మహిళాసంఘంనాయకురాలుస్వాతి,ఏఐటీసీనాయకులుతాజుద్దీన్ పాల్గొన్నారు

ఆళ్లగడ్డ: ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద నరేంద్ర మోడీని గద్దె దింపాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ తాలూకా కార్యదర్శి భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వంను నిలదీయవలసిన సమయం వచ్చిందని దీనిపై ప్రజలను చైతన్యం చేయడం కోసం సిపిఐ, సిపియం ఆధ్వర్యంలో ప్రచార భేరి చేపట్టారు. శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సిపిఐ నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిపిఐ రుద్రవరం పట్టణ కార్యదర్శి బాల నరసింహుడు, ఏఐవైఎఫ్ జిల్లాసహాయ కార్యదర్శి రవికుమార్, సిపిఐ నాయకులుబాల మద్దిలేటి, బాల నరసింహుడు, నరసింహుడు పాల్గొన్నారు.

బనగానపల్లె : సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా బనగానపల్లి పట్టణంలో బనగానపల్లె సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి అధ్యక్షతన ప్రచార బేరి కార్యక్రమాన్ని ప్రారంభం చేయడం జరిగినది. ఈ ప్రచార బేరిలో సిపిఐ మండల కార్యదర్శి సుబ్బారెడ్డి, జిల్లా సమితి సభ్యులు ఏ శివయ్య, డి.శివ బాలకృష్ణ, కె.రాముడు, సిపిఐ మండల నాయకులు శివ నాగయ్య ఖాదర్ ఇమామ్, సిపిఐ సభ్యులు హుసేని, భాస్కర్ రెడ్డి ,మద్దిలేటి, సుబ్బయ్య, వెంకట లచ్చమ్మ ,రాజమ్మ, లక్ష్మీదేవి, ఏఐటీయూసీ అధ్యక్షులు కుళాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు టౌన్ : ఆత్మకూరు పట్టణంలో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచార ఆందోళన కార్యక్రమం కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ కార్యదర్శి కె. శ్రీనివాసులు పాములపాడు మండల కార్యదర్శి వి ప్రసాద్ కొత్తపల్లి మండల కార్యదర్శి కె వెంకట శివుడు ఏపీ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంతకుమారి స్వాతి ఏఐటిసి నాయకులు చాంద్ బాషా, లాలు, ఏఐవైఎఫ్ నాయకులు ఆముద్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్132 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామాన్, జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి, నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేథావుల్లో అగ్రగణ్యుడు, మహెూన్నతుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని, బహుముఖ ప్రజ్ఞాశాలి. న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి, దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి, వాటికి గట్టి పునాదులు వేసిన రాజ్యాంగ నిర్మాత అని కొనియాడారు. అనంతరం అందరూ కలసి ఆర్ఏఆర్ఎస్ మీటింగ్ హాల్ నందు కేక్ కట్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్పర్సన్ మాబునిసా, వైస్ చైర్మన్ పామ్ షావలి, మున్సిపల్ కౌన్సిలర్లు వైసిపి నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 15, ఏప్రిల్ 2023

ఉచితంగా కంటి ఆపరేషన్‌లు

విశాలాంధ్ర- ఆదోని : అవోపా అండ్ అవోపా మహిళ విభాగ్ నిర్వహించిన మెడికల్ క్యాంపులో కంటి పరీక్షలు నిర్వహించి, 53మందికి ఉచితంగా ఆపరేషన్‌లు చేయడం జరిగిందని మహిళ విభాగ్ అధ్యక్షురాలు సంగీత, అవోపా అధ్యక్షుడు శ్రీనాథ్ గుప్త, సెక్రటరీ మిరియాల శ్రీధర్‌లు తెలిపారు. శుక్రవారం వారు ఆపరేషన్‌లు చేసుకున్న సభ్యులో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో మరిన్ని క్యాంపులు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్‌లు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మొదటి సారి నిర్వహించిన క్యాంపులో ఒక్క రుపాయి కూడ ఖర్చు లేకుండ 53 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్‌లు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మమతా, బిందు, ప్రతాప్, ఈరన్న, టీజీ శ్రీనివాస్, టీజీ రాంప్రసాద్‌లు తెలిపారు.

పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-దేవనకొండ : టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను మండలంలోని టీడీపి శ్రేణులు విజయవంతం చేయాలని ఆలూరు టీడీపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని ఎంకె కోట్టాల,గుండ్లకొండ ,గుడిమిరాళ్ళ ,బుర్రకుంటు,కె.వెంకటాపురం,పల్లెదొడ్డి,గద్దెరాళ్ళ గ్రామాలలో లోకేష్ పర్యటన నిమిత్తం ఆయా గ్రామాలలో అమె పర్యటించి టీడీపి శ్రేణులను ఉత్సాహపరచడం జరిగింది.16 రాత్రి యువగళం యాత్ర ఎంకె కోట్టాల గ్రామానికి చేరుకొవడంతో గ్రామ సమీపంలో లోకేష్ బస చేయనున్నట్లు ,17,18 తేదిలలో మండల పర్యటన వుండన్నట్లు ,18 వ తేదిన దేవనకొండలో ఎన్టీఆర్ విగ్రహాఆవిష్కరణ కార్యక్రమానికి మండలంలోని టీడీపి శ్రేణులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు.యువగళం యాత్రతో అధికార పార్టీకి భయం పుటుకొందని స్థానిక టీడీపి కార్యాలయంలో సుజాతమ్మ అన్నారు.సమావేశంలో మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్,మండల నాయకులు బడిగింజల రంగన్న,మలకన్న,బండ్లయ్య, ఉచీరప్ప, రాజాగోపాల్‌గౌడ్ ,వెంకటస్వామిగౌడ్,పాల్గొన్నారు.

విశాలాంధ్ర - హొళగుంద : ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు శుక్రవారం టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య అధ్యక్షతనలో తెలుగుదేశం పారీ కార్యాలయంలో మండల నాయకుల సమావేశం జరిగింది. మండల టిడిపి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్యగా మాట్లాడుతూ జాతీయ టిడిపి కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తాలూకాలో 17 18 తేదీన జరుగుతుందని పాదయాత్రకు టిడిపి నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు ఎన్టీఆర్ బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తెలుగు రైతు సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు 70 వాహనాల ద్వారా పాదయాత్రకు టిడిపి నాయకులు కార్యకర్తలు తరలి వెళతామని అన్నారు.ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు చిన్న హ్యా ట శేషగిరి హెబ్బటం విష్ణువర్ధన్ రెడ్డి ,గర్జప్ప,నబి రసూల్, రామలింగ,బికే.వీరేష్,సురేష్, కాకి సీతయ్యటీ ,కురువ శేషన్న ,తిక్క స్వామి పాల్గొన్నారు.

పశువైద్యాధికారి పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - హొళగుంద : మండల పశువైద్యాధికారి పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం సర్పంచ్ చలువది రంగమ్మ డిమాండ్ చేశారు .పశువుల ఆసుపత్రి పక్కనే తన ఇల్లు ఉన్నదని ఇంతవరకు పశువైద్యాధికారి ముఖం చూడలేదని ఆసుపత్రిలో ఎప్పుడు వస్తాడో ఎప్పుడు లేదో తమకు తెలియకుండా పోయిందని ఆరోపించారు. పశువులకు గాలికుంటు సోకిందని పశువులకు వైద్య చికిత్స కోసం రైతులు పశువుల యజమానులు ఆసుపత్రికి వస్తే కిందిస్థాయి సిబ్బంది వైద్య చికిత్స చేసి పంపిస్తున్నారని అన్నారు. బాధ్యతగా ఉండాల్సిన పశు వైద్యాధికారి విధులకు డుమ్మా కొట్టడం విచిత్రంగా ఉన్న దని వాపోయారు. మూగజీవాలకు రోగాలు వస్తే ఎవరికి చెప్పుకోవాలని మనుషులకు జబ్బు వస్తే నోరు ద్వారా చెప్పి వైద్య చికిత్స పొందుతారని అయితే పశువులకు రోగాలకు వైద్య చికిత్స ఎవరు అందించాలని ప్రశ్నించారు. సంబంధిత అధికారు లు చర్యలు తీసుకుని పశువైద్యాధికారి సక్రమంగా విధులకు హాజరయ్యేలా చూడాలని సర్పంచ్ రంగమ్మ విజ్ఞప్తి చేశారు.

నీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర - దేవనకొండ : దేవనకొండలో నీటి ఎద్దడి నెలకొంది. వారం రోజులుగా నీటి సరఫరా జరగకపోవడంతో నీటి కోసం ప్రజలు నానా అవస్థలు పడటం జరుగుతుంది. వడ్డెగేరి, మొయిన్ రోడ్డు, బిసి కోట్టల,మూగితాత కాలనీ, తదితర కాలనీలలో నీటి సమస్య నెలకొంది. హంద్రీనీవా నీటితో చెరువు లలో నీరు పుష్కలంగా వున్న కుడా సరఫరా చేయడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు,అధికారులు స్పందించి నీటి ఎద్దడి లేకుండా చుడాలని ప్రజలు వాపోతున్నారు.

లబ్ధి పొంది ఉంటే ఆదరించండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : వైసీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైయస్

జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా మేలు జరిగిందని భావిస్తే జగన్ ను ముఖ్యమంత్రిగా మరోసారి ఆదరించాలని వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ పరమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నేతలు జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రభుత్వానికి, ఇప్పటి వైసీపీ ప్రభుత్వానికి పాలనలో వ్యత్యాసాన్ని అడిగి తెలుసుకున్నారు. జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది ఉంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ ను ఆదరించాలని కోరారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్ ను అతికించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయేంద్ర రెడ్డి, శివరామిరెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, ప్రసాద్, బొజ్జప్ప పాల్గొన్నారు.

వీఆర్‌ఏలకు జీతం ఇవ్వాలి

విశాలాంధ్ర - హొళగుంద : రాష్ట్రంలో 26వేల మంది వీఆర్‌ఏలు పనిచేస్తున్నారని కనీసం నెలకు 26 వేల రూపాయలు జీతం చెల్లించాలని మండల విఆర్‌ఏ సంఘం అధ్యక్షుడు మల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి వీఆర్‌ఏ సంఘం నాయకులు మల్లయ్య మౌలాలి సిద్దలింగ నరసమ్మ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. వీఆర్‌ఏ సంఘం అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడుతూ పాదయాత్రలో వైఎస్ జగన్ వీఆర్‌ఏల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమీ పట్టించుకోకుండా నిర్లక్ష్య వహించారని ఆరోపించారు. వీఆర్‌ఏలకు సంక్షేమ పథకాలు అందించేలా చూడాలని వీఆర్‌ఏలకు అటెండర్లు డ్రైవర్లు వాచ్మెన్లు వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలని వీఆర్‌ఏలు వృద్ధాప్యంలో ఉన్నారని వారికి వారసులుగా ఉన్న వారిని నామిని గా ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. టిఏడిఏ తిరిగి చెల్లించలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

మోదీని గద్దె దింపి దేశాన్ని కాపాడండి

విశాలాంధ్ర-మద్దికెర: కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ

విధానాలపై ఏప్రిల్ 30 వరకు ప్రచార భేరి ద్వారా బిజెపి మతోన్మాద కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలు తిప్పి కొట్టి రాజ్యాంగ ప్రజా స్వామిక హక్కులను కాపాడుకుందాం అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలో ప్రచారమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హెూదా,విభజన హామీలు,పోలవరం నిర్మాణం పై కేంద్రం చేసిన ద్రోహాన్ని నిరసిస్తూ,విశాఖ ఉక్కు అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమాలను చేస్తున్నామన్నారు.అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారికి నివాళు లర్పించారు.మోదీని ఎలాగైనా గద్దె దింపేంత వరకు దశలవారీగా ఉద్యమాలను చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సిపిఐ మండల కార్యదర్శి డాక్టర్ వలీ సాహెబ్,సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు,జాయింట్ సెక్రెటరీ పెరవలి సుధాకర్,కోదండ రాముడు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కడవల రవికుమార్ వీరాంజనేయులు,నెట్టికంటయ్య, ఏఐఎస్ఎఫ్ శ్రీకాంత్,వీరేష్ పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

విశాలాంధ్ర - వెల్దుర్తి : కేంద్ర ప్రభుత్వాన్ని నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో 14వ తేదీ నుంచి 30 తేదీ వరకు బహిరంగ సభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం అన్నారు. నరేంద్ర మోడీని గద్దె దింపండి దేశాన్ని కాపాడండి. ఈనెల 14నుండి 30వ తేదీ వరకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార జాత కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది. అందులో భాగంగ వెల్దుర్తి మండలం ఈరోజు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జాత కార్యక్రమాన్ని అంబేద్కర్ విగ్రహం నుండి పాత బస్టాండు సర్కిల్ నుండి కర్నూల్ రూట్ డోన్ రూట్ మీదగా వరకు ర్యాలీ నిర్వహించి దగ్గర ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే జగన్నాథం, సిపిఎం జిల్లా నాయకులు నాగేష్, సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు జి మాధవ్ కృష్ణ ,జి బాలరాజు ,ఏఐటీయూసీ ఆటో జిల్లా యూనియన్ నాయకులు ఏసన్న ,ఏఐటియుసి మండల అధ్యక్షుడు మాధవ్ స్వామి, చిన్న వ్యాపారస్తుల సంఘం రాష్ట్ర కన్వీనర్ రామాంజనేయులు, మండల అధ్యక్షులు అనీలు, సిఐటియు మండల అధ్యక్షుడు రాజు, సిపిఐ పట్టణ కార్యదర్శి గిరిబాబు, సిపిఐ మండలం సహాయ కార్యదర్శి డి. రాజు, పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

విశాలాంధ్ర-కోసిగి : దేశంలో బిజెపి హటావో దేశ్ బచావో అన్న నినాదంతో ,ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపాలనీ ,దేశాన్ని రక్షించుకోవాలని అని సిపిఐ ,సిపిఎం పార్టీలు కోరాయి. ఈనెల 14 నుండి 30 తేదీ వరకు జరుగు ప్రచార బేరి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బస్టాండ్ ఆవరణలో కరపత్రాలు పంచుతూ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వామపక్ష పార్టీ నాయకులుగోపాల్.ఎం, రాముడు, రాజు ,వీరేష్ , కర్రెప్ప లు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరిస్తూ దేశ సంపదను పెట్టుబడుదారులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను ప్రజల దృష్టి మళ్లించడానికి మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ ప్రజల మధ్య ఘర్షణ పెడుతూ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తుందన్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే దేశాన్ని రక్షించుకోవాలంటే రాబోయే ఎన్నికల్లో బిజెపిని గద్దె దింపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - హొళగుంద : సీపీఐ - సీపీఎం పార్టీల తలపెట్టిన ప్రచార భేరికార్యక్రమం శుక్రవారంఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు పి.శ్రీరంగబిఅధ్యక్షతన నిర్వహించడం జరిగింది. బిఈ సందర్భంగా సిపిఐపార్టీ మండల కార్యదర్శి కళ్ళప్ప అచారి సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ ఏఐటీయూసీ రంగన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు పి.శ్రీరంగ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది అని,ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వం దుర్మార్గాలను నిలదీసి అడగాల్సిన సమయం వచ్చింది అని అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి కళప్ప ఆచారి సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, ఏఐటీయూసీ రంగన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్ రైతు సంఘం నాయకులు మౌలా సాబ్.రవికుమార్ సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సలాం సాబ్. సీపీఐ పార్టీ నాయకులు వెంకన్న హనీఫ్ సీపీఐ, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నందవరం : దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయ వలసిన సమయం వచ్చిందని దీనిపై ప్రజలను చైతన్యం చేయడం కోసం ఏప్రిల్ 14 నుండి 30 వరకు ప్రచార ఆందోళన చేపడుతామని ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఓడించండి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గురు కమిటి గురు శేఖర్ ప్రజలకు పిలుపునిచ్చారు. నందవరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని సిపిఐ సిపిఎం నాయకత్వంలో ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి విజేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. సీపీఐ, సీపీఎం నాయకులు గిడ్డయ్య,విజయ,శాంతన్న, ముని, జలాలు ,సత్యప్ప, తిమ్మయ్య ,భీమన్న,ఎల్లేష్ రవి,నాగేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : దేశ దేశవ్యాప్తంగా ఈనెల 14 నుండి 30 తేదీ వరకు ప్రచార బేరి పాదయాత్ర జయప్రదం చేద్దాం అంటూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి బి.ఆర్ అంబేద్కర్ గారి 132వ జయంతి సందర్భంగా పాత మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు ఇస్తూ ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగిందనీ సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న,సిపిఎం జిల్లా నాయకులు రామాంజనేయులు తెలిపారు. సిపిఐ ప్రధాన నాయకులు బాలరాజు, సమీవుల్లా,సత్యన్న, బజారి,జబ్బర్, సిపిఎం ప్రధాన నాయకులు హనుమంతు,రాముడు, అబ్దుల్లా,సిఐ,సిపిఎం నాయకులు నర్సింలు, సుంకన్న,బాబా, కృష్ణ, రవి శంకర్,రామాంజనేయులు సుంకన్న,కాజా, అంజని,ఇస్మాయిల్,మల్లికార్జునగౌడ్,రమేష్,రాజు, సురేష్ విజయ్,అజిత్,సామెల్ కృష్ణ,రవి,వీరేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదాం- దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సిపిఐ- సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి తో ఆరంభమై మేడే వరకు సాగే ప్రచారోద్యమాన్ని మండల కేంద్రమైన దేవనకొండ నందు సిపిఐ కార్యాలయం నుండి కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి స్థానిక బస్టాండ్ కూడలి నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి ప్రచార పాదయాత్ర కార్యక్రమాన్ని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి యం నరసారావు జెండా ఊపి ప్రారంభిచారు. ఈ సందర్భంగా సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి నరసారావు, సిపిఎం మండల నాయకులు అశోక్ మాట్లాడుతూ.. దేశ ప్రజలందరికీ దుర్భరంగా మారిన కేంద్ర ప్రభుత్వ మతోన్మాద మోడీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం అని పిలుపునిచ్చారు. సిపిఐ- సిపిఎం పార్టీల నాయకులు నెట్టికల్, అశోక్, సుల్తాన్, రాజన్న, నాయుడు, భాస్కర్, మధు, కోదండ, భాష, రామాంజనేయులు, బాబన్న, ఆటో భాష పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోడుమూరు : రాజ్యాంగాన్ని రక్షించుకుందాం-ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై తిరగబ దదామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, బి కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక కోట్లసర్కిల్ నుంచి వామపక్ష పార్టీల (సిపిఐ,సిపిఎం) ఆధ్వర్యంలో ఈనెల 14నుంచి 30వతేదీ వరకు మొదలుపెట్టిన ప్రచారభేరి పాదయాత్రలో సిపిఐ మండల కార్యదర్శి బి రాజు, సిఐటియు కార్యదర్శి బి వీరన్న అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ,సిపిఎం మండల కార్యదర్శి గపూర్మియాలు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేద,బడుగు,బలహీన వర్గాల వారికి సమానత్వంగా ఉపయోగపడే విధంగా రాజ్యాంగాన్ని ఏర్పాటు చేశారన్నారు.సిపిఐ,ప్రజాసంఘాల నాయకులు,జీపుడ్రైవర్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గోనెగండ్ల : కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి దానికి నాయకత్వం వస్తున్నటువంటి నరేంద్ర మోడీని గద్దె దించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ , ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి 30వ తేదీ వరకు ప్రచార ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కే నాగప్ప, ఏఐఎస్ఎఫ్ తాలుకా అధ్యక్షుడు మునిస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఐ శివ,భాషా, జయ రాముడు, శీను, ఏఐఎస్ఎఫ్ ముని రంగడు, సుధాకర్, శివాజీ, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆస్పరి : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న మతోన్మాద, రాజ్యాంగ, లౌకిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా నేటి నుండి 30 వరకు మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రచార ఆందోళన నిర్వహిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు, డిహెచ్ పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ముద్దు రంగన్న లు పిలుపు నిచ్చారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచం మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని స్థానిక చౌరస్తాలో స అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ముందుగా సిపిఐ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు సిపిఐ సిపిఎం నాయకులు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తిగా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్నాం ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తెలపాలని వామపక్షాలు జాతీయ సమితి మేరకు ఆస్పరి పట్టణంలో ప్రచార ఆందోళన నిర్వహించడంజరిగిందన్నారు.సిపిఐ,సిపిఎం,డిహెచ్పిఎ స్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, రాజశేఖర్, బాలకృష్ణ, రంగస్వామి, హనుమంతు, రామచంద్ర, రంగన్న, పులికొండ,చంద్ర,హమాలిసంఘం అధ్యక్షులుహను మంతు,చంద్ర,మల్లీ, రామాంజనేయులు, విద్యార్థి యువజన సంఘాలనాయకులులక్ష్మన్న,రవి,ఇస్మాయిల్ రామాంజనేయ, సురేంద్ర, మాలింగ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - హొళగుంద : మండల కేంద్రమైనహొళగుందలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్"132వ జయంతి సందర్భంగా శుక్రవారండాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కాళ్లప్పాచారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల వైకాపా కన్వీనర్ షఫీ ఉల్లా ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య సీనియర్ టిడిపి నాయకుడు చిన్నహట శేషగిరి రాష్ట్ర బిజెపి కన్సిల్ సభ్యుడు చిదానంద ఎండిఓ దాసా నాయక్ దళిత సంఘాల నాయకులు అధికారులు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు జర్నలిస్టులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కాలప్పాచారి, సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్. ఏఐటీయూసీ రంగన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్ కుమార్, రైతు సంఘం నాయకులు మౌలా సాబ్, రవికుమార్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి సలాం సాబ్, సిపిఐ నాయకులు వెంకన్న, హనీఫ్,సిపిఐ సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోసిగి : దేశాభ్యుదయం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహెూన్నతుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కోసిగి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుమారి.అయ్యమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల ఎంపీపీ లవకుశ.ఈరన్న అధ్యక్షతన, మండల ఇన్చార్జి మురళి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 132వ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలో వైసిపి, టిడిపి, సీపీఐ, సిపిఎం, కాంగ్రెస్ తో పాటు మరిన్ని ప్రజాసంఘాలు నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కునివాళులు అర్పించారు.

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ఎంపీడీవో, తాహశీల్దార్, సచివాలయం, సిపిఐ కార్యాలయం నందు సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీ విద్య, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు పరమేష్ లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు శాంతి రాజు మాట్లాడుతూ అంబేద్కర్ న్యాయవాది, సామాజిక సంస్కర్త, రాజకీయనేత అని సామాజిక కులవివక్షతకు వ్యతిరేకంగా ప్రచారం చేశారన్నారు.సిపిఐ నాయకులు తిక్కన్న, వీరేష్, లక్ష్మన్న, హనుమంతు, మాబువలి, రజాక్, అంజనేయ, నర్సింహులు, రంగస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు యువరాజు, సతీష్, వైసీపీ నేతలు చంద్రశేఖర రెడ్డి, విజయేంద్ర రెడ్డి, శివరామిరెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, ఎంపిడిఓ రమణప్ప, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని దళిత కుల పోరాట సమితి (డిహెచ్ పిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మహేష్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా డిహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు బీసన్న అధ్యక్షతన పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ఎన లేని సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు వెంకటేష్, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సోమన్న,గిడ్డమ్మ, ఈశ్వర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్, హెూటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - వెల్దుర్తి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని వెల్దుర్తి మండల సిపిఐ కార్యదర్శి కృష్ణ డి హెచ్ పి ఎస్ నాయకులు మాధవ్ కృష్ణ సంగమ అధ్యక్షులు బాలరాజు శుక్రవారం కార్యాలయంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. మొదటగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

విశాలాంధ్ర- ఆదోని: పట్టణంలోని ఎన్నడూ లేని విధంగా కనివిని ఎరగని రీతిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బీఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఆయా పార్టీల నాయకులు, అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగాయి. అంబేద్కర్ సేవా సమితి కుమార్ ఎస్కే ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుండి భారీ ర్యాలీగా బయలు దేరి అంబేద్కర్ విగ్రహం వరకు బ్లూ మార్చ్ నిర్వహించారు. త్రీ టౌన్ సీఐ శ్రీరామ్, ఏపీయుడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు ఆరేకల్ దేవదాస్, సునీల్‌రాజ్‌కుమార్, న్యాయవాది నెట్టికంఠయ్య, డాక్టర్ కిరణ్‌కుమార్, మోపిరీ సూర్యలు కార్యక్రమంలో పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సమితి సభ్యులు వినయ్, వెంకీ, నందబండారి, ప్రేమ్, సురేష్, నాగరాజు, విజయ్‌శంకర్, నరసింహ, లోకేస్, ఉమేష్, అరవింద్, ఈశ్వర్, అశోక్, రామదాసు, జానీ, మారెప్ప, శ్రీకాంత్, తుకారాం, మహేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.